

240 మందికి భూహక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని నీలకంఠరావుపేట సచివాలయ పరిధిలోని 240 మందికి శాశ్వత భూమి హక్కు పత్రాలను గురువారం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు చేసుకుంటున్న భూములను ఎవరు ఆక్రమించుకోకుండా సర్వే తదనంతరం వారికి శాశ్వతంగా భూమి హక్కు పత్రాలను డిజిటలైజ్డ్ చేసి ఇస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఎలాంటి రెవెన్యూ ఇబ్బందులు రాకుండా ఈ పత్రాలు వారికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటువంటి భూములలో ఎవరు ఎన్ని చెప్పినా ఎదలకు అన్యాయం చేయకుండా వారి భూములలో వారే సాగు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్, రెడ్డి బాబు, తహశీల్దార్ సత్యానందం, ఎంపిడిఓ హైదర్‌వలి, సిబ్బంది పాల్గొన్నారు.

సిట్టింగుల్లో సీట్ల గుబులు!

- 'గడపగడపకూ' ప్రాధాన్యతపైనే సమీక్ష
- పనితీరు ప్రామాణికతతోనే టికెట్ల కేటాయింపుపై
- కడప, అన్నమయ్య జిల్లాల్లో ఆ ముగ్గురిపైనే అందరి దృష్టి
- నేడు తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష

అధికార వైసిపి ప్రజాప్రతినిధులకు టికెట్ల కేటాయింపు గుబులు పట్టుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయపతాకను ఎగుర వేయడానికి గడపగడపకూ ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని వైసిపి నాయకత్వం చుక్కానిగా భావించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏడాది కిందటి నుంచి కడప, అన్నమయ్య జిల్లాలోని 15 అసెంబ్లీ, రెండు ఎంపీ నియోజకవర్గాల్లో గడపగడపకూ కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసింది. ఇందులో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల్లో ఆదరణ కలిగిన వారికే టికెట్లు కేటా యిస్తామనే పారామీటర్ పట్ల అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎంపీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో 15 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఉమ్మడి కడప జిల్లాలోని 10 ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను వైసిపి క్లీన్‌స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇదేతరహాలో చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన 15 మండలాలు, కడప జిల్లా నుంచి 15 మండలాలు కలిపి ఏర్పడిన అన్నమయ్య జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపితే ఏర్పడిన ఏడింట్లోనూ వైసిపి విజయకేతనం ఎగురవేసింది. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎత్తుకు పైఎత్తులతో టికెట్ల రాజకీయం వేడెక్కిస్తోంది.

ఏడాదికి ముందే ఎన్నికల కోలాహలం

2024 సార్వత్రిక ఎన్నికలకు ఏడాదిన్నర ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతా వరణం నెలకొంది. ఈనేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల్లో గడప గడపకూ కార్యక్రమం, బాదుడేబాదుడే, ఇదే మిఖర్మ, కౌలురైతుల పరిహారం వంటి కార్యక్రమాలతోపాటు ప్రాంతాల వారీగా సభలు, సమావేశాలు,నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తుండడంతో రాజకీయ వేడి రాజుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసిపి క్వీన్‌స్వీప్‌పై కన్నేసింది. ఇందులోభాగంగా మూడు నెలలకు ఒకసారి ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమీక్ష, పొలిటికల్ ప్రొఫెషనలిస్టులను నియమించుకుని ఎలాగైనా తమ అభ్యర్థుల గెలుపును దక్కించుకోవాలని ఆలోచనలతో అన్ని కోణాలను పరిశీలిస్తుండడం ఉత్కంఠను రేపుతోంది.



ఆ ముగ్గురూ అధిగమించేనా!

ప్రతి మూణ్నెళ్లకోసారి ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ సమీక్షా నిర్వహిస్తున్నారు. గత సమీక్ష సందర్భంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూరు, మదనపల్లి ప్రజాప్రతినిధులు గడప, గడపకూ ప్రభుత్వం కార్యక్రమం అమలు విషయంలో వెనుకబడిన సంగతిని ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గడపగడపకూ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమ స్యలను తెలుసుకుని, వాళ్ల సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. దీనికి తోడు ప్రజల్లో ఆదరణను పెంచుకోవడానికి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తర్వాత టికెట్లు కేటాయింపు విషయ ంలో బాధ పడకూడదని హెచ్చరించడం అందరికీ తెలిసిందే.

వైసిపిలో పెరుగుతున్న ఆశావహులు

కడప అసెంబ్లీ వైసిపి టికెట్‌ను ఐదుగురు అభ్యర్థులు ఆశిస్తున్న నేపథ్యంలో ఉత్కంఠను రేపుతోంది. కమలాపురం అభ్యర్థి మారే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాల నేపథ్యం ఆసక్తికరంగా మారింది. జమ్మలమడుగు టికెట్ కేటాయింపు అంశం ఉత్కంఠ రాజ్యమేలు తోంది. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు అవమానించారనే ఉద్దేశంతో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి వైసిపిలో చేరిన సంగతి తెలిసిందే. 2024 సారత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, మాజీమంత్రుల్లో టికెట్ ఎవరికి లభిస్తు ందోననే అంశం ఉత్కంఠను రేపుతోంది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గడప గడపకూ ప్రభుత్వ కార్యక్రమాన్ని అమలు పరచడంలో నేతలం దరిలో ముందున్న సంగతి తెలిసిందే. ఏదేమైనా అధికార వైసిపిలో టికెట్ల కేటాయింపు వ్యవహారం ఉత్కంఠను రేకెత్తిస్తుండడం ఆసక్తి కరంగా మారింది.



పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, సంగీత దర్శకులు ఎ.ఆర్. రెహమాన్

అందరూ క్షేమంగా ఉండాలి

పెద్ద దర్గా సందర్శనలో రజనీకాంత్, ఎ.ఆర్.రెహమాన్

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజలందరూ క్షేమంగా ఉండాలని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ పేర్కొన్నారు. గురువారం అమీన్‌పీర్ (పెద్దదర్గా)ను వారు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారితోపాటు రజినీకాంత్ పెద్ద కుమార్తె ఐశ్వర్య పెద్ద దర్గాకు విచ్చేశారు. సంప్రదాయ ప్రకారం దర్గా నిర్వాహకులు వారికి స్వాగతం పలికి తలకు దర్గా పీఠాధిపతి పాగా చుట్టారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూల చదార్‌ను సమర్పించారు. రజనీకాంత్ పుట్టిన రోజు సందర్భగా తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని రోడ్డు మార్గాన కడప పెద్ద దర్గాకు విచ్చేశారు. అరగంటపాటు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంగీత దర్శకులు ప్రతి ఏడాది లాగే ఉరుసు సందర్భంగా దర్గాను సందర్శించారు. రజనీకాంత్, ఎ.ఆర్. రెహమాన్ కడపకు విచ్చేయడంతో వారిని చూడడానికి అభి మానులు ఎగబడ్డారు. వారితో సెల్ఫీ దిగడానికి పోటీ పడ్డారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకో వడంతో తొక్కిసలాట చోటు చేసుకోకుండా కడప పోలీసులు ముందుజాగ్రత్తలు చర్యలు తీసుకున్నారు.

సివిల్ పోలీస్ సంక్షేమానికి కృషి : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

సివిల్ పోలీస్ సిబ్బందికి దర్బార్ పెరేడ్‌లో ఎస్‌పి హర్షవర్ధన్ రాజు సివిల్ పోలీస్ సిబ్బందితో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. క్రమశిక్షణ అంకితభావంతో విధులు నిర్వహించి రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లా సివిల్ పోలీసుకు ప్రత్యక్ష స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద గురువారం సివిల్ పోలీస్ సిబ్బందికి దర్బార్ పెరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ పోలీస్ సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా నిపుణులతో కోర్సులు నిర్వహిస్తున్నామని ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని యోగ, ధ్యానం, వ్యాయామంతో ఆరోగ్యవంతులుగా మరియు ఉత్సాహంతో విధులు నిర్వహించవచ్చని అన్నారు.



ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

-ఆర్‌డిఒకు విఆర్‌ఒల సంఘం వినతి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డివిజన్ అధ్యక్షులు భుజంగరావు పేర్కొన్నారు. గురువారం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో వీఆర్వోలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ పని ఒత్తిడి కారణంగా మృతి చెందిన గ్రామ రెవెన్యూ అధికారుల కుటుంబాలకు రూ. 25 లక్షలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని అన్నారు. సర్వేకు సంబంధించి దీర్ఘకాలిక ప్రణాళిక ఉండాలని, నిబంధనలు సడలించి ఒత్తిడి తగ్గించాలని తెలిపారు. విఆర్‌ఎ నుంచి గ్రేడ్ -2 విఆర్‌ఒలుగా పనిచేస్తున్న 3795 మంది గ్రామ రెవెన్యూ అధికారులను వెంటనే ప్రొఫెషన్ డిక్లేర్ చేసి పేస్కేలు అమలు చేయాలని కోరారు. విఆర్‌ఒలకు సచివాలయ విధులు ఎక్కువగా ఉన్నందున వారికి కావాలసిన కంప్యూటర్ సిస్టంతో పాటు స్టేషనరీ ఏర్పాటు చేయాలని కోరారు. సెలవులు, పండగ రోజుల్లో పని కల్పించకుండా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. అప్‌గ్రేడ్ చేసిన పోస్టుల స్థానంలో అర్హులైన వీఆర్వోలను ఎంఆర్‌ఐలుగా నియమించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను అర్హులైన వీఆర్‌ఏలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డిఓ కోదండరామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో సంఘం డివిజన్ కార్యదర్శి రాఘవేంద్ర, మల్లికార్జున, సోమశేఖర్ రెడ్డి, బాషా పాల్గొన్నారు.

ముగ్గురు అధికారులపై కేసు నమోదు

మదనపల్లె అర్బన్ : ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేసిన ముగ్గురు అధికారులపై కేసునమోదు చేసినట్లు టూటౌన్ సిఐ మురళీ కృష్ణ తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రభుత్వ పన్నుల శాఖ అధికారి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు అధికాలపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లికు చెందిన ఉప ఖజానా అధికారులు నిధుల దుర్వినియోగం, చీటింగ్ కేసునమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. పోలీసు విచారణ అనంతరం వారికి సహకరించిన ఏజంట్లు, ఎంతమంది ఉన్నారో వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం

రాయచోటి టౌన్: చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు గురువారం పౌష్టికాహారం అందించారు. ఎడిఎం, హెచ్‌ఒ డాక్టర్ శైలజ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యంపైన అవగాహన కల్పించామని చెప్పారు. గర్భిణులకు హెచ్‌ఐవి పరీక్షల గురించి తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత ,చిన్నపిల్లల పట్ల తీసుకోవాల్సిన ఆరోగ్య సమస్యలపై వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న సేవలు గురించి స్పష్టంగా తెలిపారు. అనంతరం జిన్నా సేవా సంస్థ అధినేత షరీఫ్ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అవసరమైన ఆరోగ్యం, చదువులకు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమావని, ఐసిటిసి కౌన్సిలర్ సుబ్బారెడ్డి, కో-ఆర్డినేటర్ జగదీష్, షేక్ అల్లావలి, డిఆర్‌పి చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఒ డాక్టర్ శైలజ

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. ఎస్.జవహర్ రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ గిరీష, జెసి తమీమ్ అన్సారియా

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. ఎస్ .జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి ఆయన జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల పురోగతి, రీ సర్వే, స్పందన గ్రీవెన్స్, వీఎస్ డబ్ల్యూ ఎస్ సర్వీసెస్, అనీమియా, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్‌ఎలోకి వెళ్ల కుండా గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, బాధితులు సంతృప్తిచెందేలా పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలించిన ఫొటోలను కూడా స్పందన పోర్టల్లో అప్లోడ్ చేయాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి అయ్యేందుకు ఒక్కో లబ్ధిదారునికి రూ.35 వేలు రుణం ఇప్పించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తేనే పురోగతి ఉంటుందని అధికారులు తమ స్థాయిలో సమీక్ష నిర్వహించి ఇళ్ల నిర్మాణాలలో పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్లను వెంటనే ప్రారంభించాలన్నారు. జగనన్న లేఔట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. ముఖ్యంగా ప్రతి లే-అవుట్ లో విద్యుత్, ఇంటింటికీ తాగునీరు వసతి వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్లన్నీ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కానివి ఉంటె వెంటనే ప్రారంభించాలన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. గర్భిణులకు, బాలింతలకు, కౌమార దశ అమ్మాయిలకు అనీమియా నివారణకు పౌష్టికాహారం, జగనన్న గోరు ముద్ద, ఐరన్ మాత్రలు అందేలా చూడాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్ సంఖ్య తగ్గించేందుకు బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించే దిశగా విద్యాశాఖ అధికారులు, సచివాలయ ఎడ్యుకేషన్ ఎమినిటి సెక్రటరీలు, వాలంటీర్లు పర్యవేక్షించాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ. జగనన్న హౌసింగ్ లేఔట్లలో నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు అందరూ ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి లేఅవుట్‌లోనూ విద్యుత్, నీరు తప్పక ఉండేటట్లు చూడాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టాలన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరికీ రూ. 35 వేల రూపాయల రుణం మంజూరు చేయించాలని అధికారులకు తెలిపారు. రీ సర్వేకు సంబం ధించి అవసరమైన సర్వేయర్లు, సిబ్బంది ఉన్నారని ఇకనుంచి ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. అనీమియా బాధితులు ప్రభుత్వం అందించే పౌష్టి కాహారాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకునే విధంగా ఐసిడిఎస్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో విఆర్‌ఒ సత్యనారాయణ, డిపిఒ ధనలక్ష్మి, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ సత్య నారాయణ, భూముల సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్ పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై ఫిర్యాదు

మదనపల్లె అర్బన్ : తమ సోదరుడికి చెందిన స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని, వారి వద్ద ఉన్న తన సోదరుడికి చెందిన వస్తువులు ఇప్పించాలని పట్టణంలోని తూర్పుకొత్త పేటకు చెందిన సుశీల, మాజీ ఎమ్మెల్యే షాజ హాన్ బాషాతో కలసి రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 ఏళ్లుగా తన సోదరుడి ఆధీనంలో ఉన్న రేకుల షెడ్డును కొందరు కూల్చేసి ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని పేర్కొ న్నారు. తన సోదరుడు రాజన్న తమతో కలసి ఉండేవారని, ఆయన ఈ నెల 8న ఆకస్మికంగా మృతి చెందారని చెప్పారు. టౌన్ బ్యాంకు సర్కిల్ సమీపంలో ఉన్న రేకుల షెడ్డును తన సోదరుడు తన ఆధీనంలో ఉంచుకుని జిఎస్, ట్రేడ్ లైసెన్సు, విద్యుత్తు సర్వీసు కలిగి ఉన్నాడని ఆమె తెలిపారు. ఆయన చనిపోయిన వెంటనే కొందరు ఆక్రమంగా రేకుల షెడ్డు తాళం పగులగొట్టి స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్డులో కార్యాలయం ఏర్పరుచుకున్నాడని ఆయన కార్యాలయంలో బంగారు అభరణాలు, విలువైన డాక్యుమెంట్లు ఉన్నాయని ఆక్రమణదారులు వాటిని ఎత్తుకున్నారని ఫిర్యాదు చేశారు.

కేశాలు దానం చేసిన తల్లీకూతుళ్లు



అభినందిస్తున్న సంస్థ ప్రతినిధి

మదనపల్లె అర్బన్ : కేన్సర్ బాధితుల మోహాల్లో చిరునవ్వు చిందించడానికి హెల్పింగ్ మైండ్స్ గొప్ప సంకల్పంతో తలపెట్టిన హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు, అమ్మాయిలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేస్తున్నారు. పట్టణానికి చెందిన వేదవతి వైశాలి, తన కుమార్తె సాయి వినమ్ర హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేశారు. వారికి హెల్పింగ్ మైండ్స్ బృందం పూలమొక్కలు బహుకరించి అభిన ందించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఇప్పటికే 24 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేశాలు దానం చేశారని చెప్పారు. నేడు ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కూతురు కేశాలు దానం చేయడం అభినందించదగ్గ విషయమని, రాష్ట్ర వ్యాప్తంగా క్యాన్సర్ భాదితులకు ఎవరికైనా విగ్గులు కావాలంటే తమ సంస్థ ఉచితంగా పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు.

26లోపు అభ్యంతరాలు పూర్తిచేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

అభ్యంతరాలను ఈనెల 26లోపు పూర్తి చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిఆర్‌ఓ సత్యనారాయణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ క్లైమ్స్, అబ్జెక్షన్స్‌కు సంబంధించి జీరో పెండెన్సీ ఉండేలా చూడాలన్నారు. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ లేకుండా బూత్ స్థాయి అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. వాటికి సంబంధించి జాబితాను బూత్ స్థాయి అధికారులకు పంపాలన్నారు. ఓటరు , ఆధార్ కార్డు అనుసంధానాన్ని (ఫామ్ 6బి) మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. యువ ఓటర్లు నమోదుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో కొత్తగా ఓటు నమోదు కోసం ఫారమ్-6, నకిలీ ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వలస పోయిన వారు, మరణించిన వారు, కొత్తగా వివాహం అయ్యి వేరే ఊళ్లకు వెళ్లిన వారు, పునరావృతం అయిన పేర్లు వంటి తొలగింపుకు ఫారమ్-7, మార్పుల కోసం ఫారమ్-8 లను ఉపయోగిస్తూ జాబితాను సిద్ధం చేయాలన్నారు. ట్రాన్స్ జెండర్లు, నిరాశ్రయుల జాబితాను రూపొందించడంలోను ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం జిల్లాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

పీలేరులో డబ్ల్యుహెచ్ఒ ప్రతినిధి పర్యటన

ప్రజాశక్తి-పీలేరు



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రతినిధి డాక్టర్ వసీం అక్రమ్

ప్రజారోగ్య శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యాధినిరోదక టీకాల కార్యక్రమ పనితీరును ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ వసీం అక్రమ్ పరిశీలించారు. గురువారం ఆయన తలుపుల, రేగళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామీణ, పీలేరు పట్టణ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అప్పుడే పుట్టిన శిశువు మొదలు ఐదేళ్ల వయస్సు పిల్లలకు సోకే అంటువ్యాధులను ప్రారంభ దశలోనే నిర్మూలించాలన్న సదుద్దేశంతో వ్యాధినిరోదక టీకాలు ఇస్తున్న తీరును, రికార్డుల నిర్వహణ, సంబంధిత వివరాలు యాప్‌లో నమోదు, శిశువుల తల్లిదండ్రులకు కార్యక్రమాలపై ఆయన ఆరా తీశారు. అమలవుతున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. టీకాలతో నిర్మూలించగలిగే వ్యాధులతోనే ఒకప్పుడు శిశుమరణాలు ఎక్కువ జరిగేవని, నేడు మెరుగైన కార్యక్రమం అమలు తీరుతో ఆ పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రతి బిడ్డకూ నిర్దేశించిన సమయానికి టీకాలు వేయించాలని తల్లి తండ్రులకు ఆయన సూచించారు. పలికారు. ఆరోగ్య సిబ్బందికి కార్యక్రమం అమలు తీరుపై పలు సూచన సలహాలిచ్చారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎం భార్గవి, వసుందర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాపై దృష్టి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

సర్కిల్ పరిధిలో మద్యం అక్రమ రవాణాపై దృష్టి సారించాలని డిఎస్‌పి శ్రీధర్ అన్నారు. గురువారం ఆయన వాల్మీకిపురం సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. అనంతరం సిబ్బంది పనితీరుపై ఆరా తీసి, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. నాటుసారా తయారీ, విక్రయాలు, పేకాట, కోడిపందెం, నిషేదిత వస్తువులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, లోన్‌యాప్‌ల వల్ల జరుగుతున్న మోసాలపై గ్రామాల్లో అవగాహనలు కల్పించి, చైతన్యపరచాలని తెలిపారు. రాత్రి గస్తీ, వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని సూచించారు. తదనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. రికార్డులు సైతం తమ వద్ద ఉంచుకొని వాహనాలను నడపాలన్నారు. అలాగే పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ బి.ఎన్ సురేష్, ఎస్ఐ బిందుమాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతోనే అర్హులకు లబ్ధి

ప్రజాశక్తి - కలికిరి



మొక్క నాటుతున్న నాగార్జున రెడ్డి

సచివాలయ వ్యవస్థతోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందు తున్నాయని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి తెలిపారు. గురువారం అయినా మండలంలోని సచివాలయాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలనే సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని చెప్పారు. మేడుకుర్తి, కలికిరి సచివాలయం -3ను సందర్శించారు. ప్రభుత్వాస్పత్రిలో రికార్డులను పరిశీలించి అక్కడ రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. మరికుంటపల్లిలో రెడ్డప్పరెడ్డి మామిడి చెట్లను పరిశీలించారు. ఉపాధి పనులను తనిఖీ చేశారు. శనివారం మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం ఉంటుందని అధికారు లందరూ పాల్గొని సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి నూర్జహాన్, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతాప్ కుమార్ రెడ్డి అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఎంఇఒ

బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పాఠశాల స్థాయి నుండే పిల్లలు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఇఒ రాజగోపాల్ తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 10 పాఠశాలల నుండి 5 సబ్ థీమ్స్ లలో 50 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారని తెలిపారు. ఒక్కొక్క సబ్ థీమ్ నుండి ఒక్క ప్రాజెక్టు చొప్పున ఐదు ప్రాజెక్టులను జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేస్తా మన్నారు. ఇందులో నిమ్మనపల్లి జెడ్పిహైస్కూల్ నుండి ఒకటి, రెడ్డివారిపల్లి హైస్కూల్ నుండి రెండు, బాలినాయనపల్లె హై స్కూల్ నుండి ఒకటి, ఆదర్శ పాఠ శాల నుండి ఒక్క ప్రాజెక్టు ఎంపిక చేశామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆవశ్యకతను పెంపొందించుకొని, పాఠశాల స్థాయి నుంచే శాస్త్రవేత్తలుగా ఎద గాలని సైన్సు ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో సైన్సుఉపాధ్యాయులు సహదేవరెడ్డి, వెంకటరమణనాయక్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని పది ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. ఎగ్జిబిషన్‌ను తహశీల్దార్ పరిశీలించారు. 10 పాఠశాలల విద్యార్థులలో ఐదుపాఠశాల విద్యార్థుల టీంలు విజేతగా నిలిచారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిలో మొదటి స్థానంలో ఎస్.అక్షయ మోడల్ స్కూల్ (టీచర్ శ్యామల), రెండవ స్థానంలో నాగ శ్రీవర్షిని కొత్తపేట ఉన్నతపాఠశాల(టీచర్ శ్రీనివాసులు), మూడవస్థానంలో పి.జగన్మోహన్ మోడల్ స్కూల్ (టీచర్ రామకృష్ణ), నాలుగవ స్థానంలో ధరణి బావికాడపల్లి ఉన్నత పాఠశాల (టీచర్ గంగాధర్), ఐదవస్థానంలో కె సంధ్యారాణి టి.కమ్మపల్లిఉన్నత పాఠశాలటీచర్ శివప్రసాద్ ఐదుస్థానాలలో విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహ కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీహరి, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనువిందు చేసిన ఇంద్ర ధనస్సు

ప్రజాశక్తి-గుర్రంకొండ



పట్టణములోని బుధవారం సాయంత్రం చినుకులు రాలుతున్న వేళ ఇంద్ర ధనస్సు ఆకాశంపై పెద్ద ఎత్తున కనిపించింది. ఆహ్లా దకర వాతావరణం చోటు చేసుకోవడంతో ప్రజలు, విద్యార్థులు ఇంద్రధనస్సు ఆసక్తికరంగా చూశారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి



జ్యువెలరీ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలు అందుబాటులో ఉంచి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని నాదానవీధిలో మయాన షఫీఉల్లా ఖాన్‌చే నూతనంగా ఏర్పాటుచేసిన జువెలరి షాపు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ లేని విధంగా అధు నాతనంగ జువెలర్ షాపు ఏర్పాటు కావడం అభినందనీయ మన్నారు. వినియోగదారలకు నాణ్యమైన బంగారు, వెండిఆభరణాలు అందించాలని కోరారు. వ్యాపార రంగంలో యువత మరింత ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మదనపల్లి నియోజకవర్గ పరిశీలకుడు హబీబుల్లాఖాన్, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ తాబ్రేజ్ ఖాన్, మైనారిటీ నాయకులు జాబీర్ క్రిష్, అల్లా బకష్, జీలన్, మునీర్, షేర్ అలిఖాన్ పాల్గొన్నారు.

కెవికెను సందర్శించిన తమిళనాడు రైతులు

ప్రజాశక్తి-కలికిరి

కృషి విజ్ఞాన కేంద్రంను బుధవారం తమిళనాడు రాష్ట్రం నామకల్ జిల్లాకు చెందిన రైతులు అంతర రాష్ట్ర పర్యటనలో భాగంగా సందర్శించినట్లు కెవికె సమన్వయకర్త డాక్టర్ ఎం.కె.జోత్స్న తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు కెవికె నందు గల ప్రదర్శన కేంద్రాలు, నర్సరీ, కెవికె అవశ్యకత గురించి రైతులకు వివరించారు. అన్నమయ్య జిల్లాలో ప్రధాన పంటలైన వేరుశెనగ, వరి, చిరుధాన్య రకాలు వాటి సాగు గురించి వివరించారు. కెవికెలో గల నర్సరీలో అనువైన కూరగాయలు పందిరి పద్ధతిలో కూరగాయల పెంపకం పాటించవలసిన మెల కువల గురించి వివరించారు. అలాగే పెరటి కోళ్ల పెంపకం గురించి అవగాహన కల్పించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానం గురించి వివరించారు. రైతులు వ్యవ సాయంతో పాటు అదనంగా ఆదాయం కొరకు వ్యవసాయ అనుబంధ రంగాలై నటువంటి తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పశుపోసన ద్వారా రైతులు సుస్థిర వ్యవసాయం వైపు ముందుకు సాగాలని సూచించారు. మిట్టపల్లి, టిసంద్రావారిపల్లి, అయ్యవా రిపల్లి గ్రామాలను పకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సంద ర్శించారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఐ.జ్యోతి, డాక్టర్ ఎ.శ్రీనివాసులు, డాక్టర్ కె.మాధురి, డాక్టర్ వై.పీరుసాహెబ్, డాక్టర్ కె.నవీన్, ఆత్మ బిటిఎం శ్రీనివాసులు, తమిళనాడు రైతులు పాల్గొన్నారు.

మామిడిలో తెగుళ్లను గుర్తించండి



రైతులకు సూచనలు ఇస్తున్న ఉద్యానశాఖ అధికారి లక్ష్మీప్రసన్న

ప్రజాశక్తి -గుర్రంకొండ

మామిడిలో ఏర్పడుతున్న తేనెమంచు తెగులను అరికట్టే విధంగా రైతులు ముందు జాగ్రత్త పడ్డారని బుధవారం ఉద్యానశాఖ అధికారి లక్ష్మీ ప్రసన్న రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పూత వచ్చినప్పుడు తేనె మంచు కీటక సంబరాలు వెంటాడుతాయని వాటిని నిర్మూలించుటకు సల్ఫర్, విమల లాంటి పిచికారి మందులను వాడాలని సూచించారు. చెట్లు పాదులలో పిచ్చి ముక్కులను తొలగించి శుభ్రపరచుకోవాలని రైతులకు తెలిపారు. తేమశాతాన్ని తగ్గించే విధంగా జాగ్రత్త పడాలని కోరారు. కార్యక్రమంలో సచివాల సిబ్బంది శిరీష, రైతులు పాల్గొన్నారు.

పేరు మార్పు

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి మజరా సీతాపురం గ్రామ కాపురస్తులైన శ్రీ బత్తల నరసింహులు గారి కుమారుడనైన బత్తల చంద్రయ్య అను నేను ఈ దినం నుండి బత్తల రామచంద్రయ్యగా మార్చుకున్నాను.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No : 280/2021

1. షేక్ గులాబ్ జాన్ తండ్రి బాషు సాహేబ్ డోర్ నెంబర్ 6/741.
2. షేక్ కరీముల్లాహ్ తండ్రి షేక్ బాషా డోర్ నెంబర్ 6/732 జానీబాషాపురం, రాజంపేట టౌన్ పోస్ట్ & మండలం కడప జిల్లా. **...వాదులు**

వర్సెస్

షేక్ నజీర్ భాష తండ్రి మస్తాన్ సాహెబ్ డాక్టర్ జయమ్మ హాస్పిటల్ దగ్గర రా ఉస్మాన్ నగర్ రాజంపేట టౌన్, పోస్ట్ & మండలం కడప జిల్లా. **...2వ ప్రతివాది**

పై కనబరిచిన వాదులు 2వ ప్రతివాది అగు నీపై 21.7.2019 వ తేదీన I.A.No 46/2019 in O.S.No. 95/2019 లో దావా ఆస్తిని చేసిన జప్తును రద్దుపరచమని కోరుతూ పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. మీకు ఆక్షేపణలు ఉన్నయెడల 20.01.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మనవి చేసుకోగలరు. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్ //

పి.ఆనంద కుమార్

వాదులపరం అడ్వకేట్, రాజంపేట.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : KODUR

I.A.NO.348/2022 In O.S.NO.133/2022

Talari Parvati, W/o Late Sudhakar, Aged about 49 years, residing at chennarajupodu H.Wada(Vi) & (Po), Obulavaripalli(M). **...Petitioner/Plaintiff**

Vs

Talari Dasaradha, S/o Late Yellaiah, aged about 38 years, Ranganayakulupeta Street, Rly Kodur Town. **...Respondent/Defendant**

వాది, ప్రతివాది మీ పైన Plaint Schedule Property పైన Permanent Injuction కోరుచు మరియు I.A.No.348/2022లో Temporary Injuction కోసం దాఖలు చేసివున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి అభ్యంతరములు వున్న యెడల కోడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు 20.12.2022 తేదిన వచ్చి ప్రత్యక్షంగాను, పరోక్షంగా గాని హాజరై తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

//By the Order of Court//

N.INDIRA, B.Com.,B.L.,
Advocate
Rly.Kodur.

‘ అమరజీవి ’ త్యాగం అజరామరం : కలెక్టర్



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎస్‌పి హర్షవర్ధన్ రాజు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో కలెక్టర్ గిరీష , జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సరియా, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు మహనీయుడుని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరుల య్యారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించారని తెలిపారు. ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం 1956 నవంబర్1 న ఏర్పడిందన్నారు. ఆంధ్రులకు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేశారని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహ నిర్మాణానికి అందరికీ అనుకూలమైన ప్రాంతాన్ని గుర్తించి నివేదిక పంపాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్యనారాయణ, కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ, బిసి సంక్షేమ శాఖ అధికారి సందప్ప, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు సురేష్ బాబు, హరీష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు. **ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో :** పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు అమరజీవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి చలించిపోయారని అన్నారు. ఆమరణ నిరాహారదీక్షకు పూనుకొని ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. **కలికిరి :** పొట్టి శ్రీరాములకు టిడిపి మండల అధ్యక్షుడు నిజాం ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధన కొరకు అమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని అర్పించిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ నియోజకవర్గ అధ్యక్షుడు అగస్తీశ్వర్, మండల టిడిపి ఉపాధ్యక్షుడురెడ్డి, రాజంపేట పార్లమెంట్ కార్యవర్గ సభ్యుడు చంద్రశేఖర్, మండల ఎస్‌సిసెల్ నాయకులు శ్రీనివాస్‌వర్మ, వెంకట రమణారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, దాము పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమా అమరేశ్వరి, అధ్యా పకులు మురళీధర్ రెడ్డి, ప్రసాద్, రవి, భాస్కర్ కుమార్, ప్రేమలత, ఎజాజ్ భాషా పాల్గొన్నారు. **పుల్లంపేట:** మండలం లోని పి.వి.జి. పల్లె ఉన్నత పాఠశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముప్పల శివ శంకరరాజు, గంగనపల్లి వెంక టరమణ, సుజిత, భారతి, గౌరీదేవి, లక్కాకుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని డిఇఒ ఆధ్వర్యంలో అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యయులు, విద్యార్థులు, నాయకులు సంకు సబ్జి,పవన్, ఎంఆర్ సి సిబ్బంది, భవిత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అసమర్థ పాలనతో ప్రజల అవస్థలు



ఇదేంఖర్మ రాష్టానికి కార్యక్రమంలో టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి -నిమ్మనపల్లి

రాష్ట్రంలో వైసిపి అసమర్థపాలన పాలన చేస్తోందని మాజీ జెడ్‌పిటిసి వసంత మునిరత్నం, మాజీ మండలాధ్యక్షులు పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కొండయ్యగారిపల్లి పంచాయతీ వెంకోజిగారి పల్లెలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అసమర్థ పాలనలో పెరిగిన నిత్యవసర ధరలు,విద్యుత్ చార్జీలు, ఇసుక దోపిడీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వైసిపి అధికారం చేపట్టినప్పటి నుండి ప్రజలపై పెను భారాలను మోపుతూ ప్రజలను మభ్య పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో మహిళలు, యువత, ఉద్యోగస్తులు టిడిపి విజయానికి బ్రహ్మరథం పడతారని తెలిపారు.కార్యక్రమంలో మండలతెలుగుయువత అధ్యక్షులు చినబాబు, విజయ్, చంద్ర, రామచంద్ర, ఆనంద, నిత్యానంద, చంద్రాయుడు, గురు, శివప్రసాద్, సూర్యాప్రకాష్, హరి, మాబు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** పాత మసీదు, పాతబస్టాండు ప్రాంతాలలో టిడిపి మండల నాయకుడు కాలాడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో వైసిపి నాయకులు భూకబ్జాలు, దౌర్జన్యాలు చేస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రా యుడు, మాజీ జెడ్‌పిటిసి మో హన్ రెడ్డి, షేక్ ఇర్ఫాన్‌భాష, మంజూర్, ఫక్రుద్దీన్, ముక్తార్, రిజ్వాన్, డాక్టర్ల సంఘం అధ్యక్షుడు షఫినాయక్, ఖాదరవల్లి, గౌస్‌పీర్, బిసి సంఘం నాయ కుడు బడుగు వాసుదేవుడు, సిద్దక వెంకట్రామిరెడ్డి, దిలీప్‌రాజు, రెడ్డి, అప్పరెడ్డి, అజంతుల్లా, ధర్మారెడ్డి, తుమ్మల గంగయ్య, వేదమూర్తి రెడ్డి, రజాక్ పాల్గొన్నారు.

సమయానికి బస్సులను నడపాలి

ప్రజాశక్తి -వీరబల్లి

సమయానుగుణంగా ఆర్‌టిసి బస్సులను నడిపి తమ కష్టాలను తీర్చాలని మండలంలోని విద్యార్థులు పేర్కొన్నారు. గురువారం గడికోట పాఠశాల ఎదుట బస్సును ఆపి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గడికోట నుంచి రెండు ఆర్‌టిసి బస్సులను నడపాలని కోరారు. ఆర్‌టిసి బస్సు సమయానికి రాకపోవడంతో పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్ళలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేల్పుల మిట్ట, పీరయ్యగారిపల్లి, పెద్దారుకస్పా, మాధవండ్లపల్లి, గడికోట, ఎర్రపాపిరెడ్డిగారి పల్లి,ఎడబల్లి, గ్రామాల నుండి చదువుకోవడానికి 200 మంది పైగా విద్యార్థులు బస్సు పాసులు తీసుకుని ప్రయాణం చేస్తున్నామని అన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు బస్సు వీరబల్లిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. డిపో మేనేజరు విద్యార్థుల బాధలను దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసులను నడపాలని కోరారు.

కళాఉత్సవ్‌కు విద్యార్థి ఎంపిక

గాలివీడు :జాతీయ స్థాయికి బాలుర పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో జరిగిన కళాఉత్సవ్ పోటీలలో గాలివీడు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 9వ తరగతి విద్యార్థి ఇ.జశ్వంత్ త్రిడి కళ విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రదానో ఉపాధ్యాయులు రెడ్డెన్న తెలిపారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ,అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపిపి అనసూయమ్మ కోరారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామాల్లో సమస్యలు గుర్తించటం, అభివృద్ధి పనులు గుర్తించి వాటిని పరిష్కరించే ప్రణాళికలు సిద్ధం చేసే అంశాలపై మాస్టర్ ట్రైనర్లు రమణ, మధు, సారికలు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆనంద్ కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి ,సర్పంచుల, సంఘం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

సకాలంలో వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

గ్రామీణ ప్రాంత ప్రజలకి సిహెచ్‌సి ఆసుపత్రిలో డాక్టర్లు సకాలంలో వైద్యసేవలు అందించాలని డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్ ఆదేశించారు. గురువారం స్థానిక సిహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు. డాక్టర్లు,సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ల్యాబ్, ఎక్స్‌రే యూనిట్, మహిళల వార్డు పరిశీలించారు. డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మెడికల్ ఆఫీసర్ పావని, డాక్టర్లు వెంకట రామయ్య, ఆశాలత, బాబా ఫక్రుద్దీన్, హెడ్ నర్స్ గ్లోరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఇంధన పొదుపు ప్లే కార్డులు చూపిస్తున్న విద్యుత్ సిబ్బంది

ఇంధన పొదుపు పాటించాలి:ఎఇ

ప్రజాశక్తి -వీరబల్లి

ఇంధన పొదుపు తప్పనిసరిగా పాటించాలని విద్యుత్ శాఖ ఎఇ ఎం. శ్యాంప్రసాద్ తెలిపారు. గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి బ్యానర్ ప్లేట్లతో బయలుదేరి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు డిసెంబర్ 14 నుండి20 వరకు జరుగుతున్నాయని అన్నారు. విద్యుత్ పొదుపు బ్యానర్, ప్లే కార్డులు, సూచిక బోర్డులతో పురవీధులలో భారీర్యాలీగా తరలివెళ్లి ప్రజలకు విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. ఇంధన పొదుపు అనేది ప్రతి ఒక్క విద్యుత్ వాడకం దారులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, భావి తరాలకు విద్యుత్ అవసరం ఎంతో ఉందన్నారు. విద్యుత్ పొదుపు అంటే డబ్బు పొదుపు చేస్తున్నట్లు అనుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎఇ శ్యాంప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ మల్‌రెడ్డి, జూనియర్ లైన్మెన్‌లు అశోక్, శివారెడ్డి, నాగార్జున, నాగేశ్వరరావు, హరిబాబు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** సమాజంలో వనరుల సంరక్షణ మనందరి బాధ్యత విద్యుత్‌శాఖ ఎడిఇ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక పివిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్‌కోర్, ఎకోక్లబ్, విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పర్యావరణం కోసం జీవనశైలి కార్యక్రమం, జాతీయఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహించారు. విద్యుత్ పొదుపుపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ హెచ్ఎం అమరనాథరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ జాకీర్, ఉపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, రసూల్‌బావాజి, శంకర, నాగరాజ, దుర్వాసులు నాయుడు, మధుబాబు, కల్పలత, వెంకటేశ్వర రెడ్డి, వసుమతి, భాస్కర్ నాయక్, లైన్‌మెన్ నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

వేలం పాటలో రూ.17.96 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

తంబళ్లపల్లె సమీపంలోని భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానానికి ఈ ఏడాది వేలం పాట ద్వారా ఆదాయం భారీగా పెరిగింది. గురు వారం కొండ కింద మద్ద భక్తుని భావి వద్ద ఆలయ కమిటీ చైర్మన్ మల్ రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ శశికుమార్, ఇఒ మునిరాజుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. తలనీలాల సేకరణ కె. శ్రీనివాసులు రూ.3.10 లక్షలకు పాట దక్కించుకున్నారు. లడ్డు ప్రసాదం అమ్మకాలు రూ.4.31 లక్షలకు, కె.మోహన్ వాహనాల టోల్గేట్ రూ. 5.50 లక్షలకు బాలచంద్ర, గౌరమ్మ గుడి పూజనిర్వహణ కై రూ.2.20 లక్షలకు రెడ్డప్ప రెడ్డి, వెలుగు మల్లమ్మ గుడి రూ.1.50 లక్షలకు లక్ష్మీదేవి దుకాణాల నిర్వహణకై రూ.41 వేలకు శ్రీనివాసులు, వినాయక గుడి పూజ నిర్వాహనకు రూ. 20వేలకు నారాయణ, వీరన్న గృహ పూజ నిర్వహణకు రూ.13 వేలకు బయప్ప, కొబ్బరి చిప్పల సేకరణకు రూ. 66 వేలకు గంగాధర్, పాదరక్షల నిర్వహణకు 13 వేలకు కిట్టా లు పాట దక్కించుకున్నారు. రూ.17.96 లక్షల ఆదాయం వచ్చింది. కదా ఏడాది కేవలం 4.75 లక్షల ఆదాయం రాగా ఈ ఏడాది 13 లక్షలకు పైగా ఆదాయం పెరిగింది.



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే ‘గడికోట’

ప్రజాశక్తి-రామాపురం

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కల్పనాయునిచెరువు గ్రామంలోని ఎస్‌సికాలనీ, మూలపల్లె, కల్పనాయునిచెరువు, ఊరగాయ హరిజనవాడలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సమస్యలుపై ఆరా తీస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికే గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే సిఎం జగన్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, మండల కన్వీనర్ గడికోట జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాధరెడ్డి, వైస్ ఎంపిపిలు బాబు, రవిశంకర్ రెడ్డి, సర్పంచులు వెంకట్రామిరెడ్డి, నాగభూషన్‌రెడ్డి, వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వెంకటసుబ్బారెడ్డి, చెన్నారెడ్డి, నారాయణరెడ్డి, జనార్ధన్, మహేశ్వర ,రామయ్య, శ్రీధర్ రెడ్డి, రాజు,చలపతి, శివ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

లారీ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-నందలూరు

లారీ ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన నందలూరు బస్టాండ్ కూడలిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి నియోజకవర్గం, ఎన్‌పి కుంట మండలం, కోట మల్ల గ్రామానికి చెందిన మాలే కులాయప్ప(70) గత 20 సంవత్సరాల క్రితం నందలూరు మండలంలోని ఆడపూర్ గ్రామంలో నివాసం ఉంటూ అక్కడ పండించే ఆకుకూరలను, కూరగాయలను మండల కేంద్రమైన నందలూరుకు తీసుకువచ్చి విక్రయించి జీవనం సాగించేవాడు. బుధవారం తెల్లవారుజామున అదేవిధంగా ఆకుకూరలు తీసుకువచ్చి బస్టాండ్ కూడలి వద్ద హైవే రోడ్డుకు పక్కగా ఉన్న టీ దుకాణంలో టీ తాగుతుండగా చెన్నై నుంచి కడప వైపుగా వెళ్తున్న గూడ్స్ లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు అంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు 108 వాహనంలో క్షతగాత్రున్ని కడప రిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ మేరకు ఎఎస్ఐ నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోలీసుల అదుపులో పరారైన వ్యక్తి

ప్రజాశక్తి -కలకడ

సారాకేసులో పరారైన ముద్దాయిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని కదిరాయచెరువు పంచాయతీ బొంతల వారిపల్లి చెందిన వెంకటరమణ కుమారుడు ఈశ్వరయ్య ,రెడ్డప్ప కుమారుడు సుధాకర్‌లు కలసి 20 లీటర్ల నాటు సారాను తరలిస్తున్నట్లు గుర్తించి నట్లు తెలిపారు.వారిని పట్టుకుని 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచిన విషయం విధితమే. ఈ కేసులో పరారైన శ్రీనివాసులు నాయక్‌ను గురువారం దిగువ తాండా సమీపంలోని గంగమ్మ గుడి వద్ద పెట్టుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి -చిన్నమండెం



మృతి చెందిన ద్విచక్ర వాహన చోదకుడు శ్రీనాథ్

మండలంలోని తూర్పుపల్లి క్రాస్ జాతీయ రహదారిపై మధ్యాహ్నం 1.00 గంట సమయంలో ఆటో, మోటార్ సైకిల్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా,ఒక మహిళ గాయపడింది. పోలీసులు వివరాల మేరకు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న గుంటూరు జిల్లా కారుమంచికి చెందిన బత్తల శ్రీనాథ్, ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నమండెం మండలం సాకిబండ గ్రామానికి చెందిన చెందిన చిలకల రియాజ్ తూర్పుపల్లిక్రాస్ వద్ద రెండు వాహనాలు ఢీకొనడంతో ఇరువురు మృతిచెందగా, ఆటోలో ప్రయాణిస్తున్న రెడ్డెమ్మ అనే మహిళ గాయపడింది. రోడ్డు ప్రమా దంపై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.



నిందితులతో సిఐ మోహన్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-పీలేరు:

పీలేరు మండలంలోని కావలిపల్లె చాయతీ ములగూరవాండ్లపల్లెలో నవంబర్ 14 రాత్రి ఆర్.బి.కె పీలేరు మండల చైర్మన్ చింతల మల్లికార్జునపై జరిగిన హత్యాయత్నం కేసులో మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, నాటు తుపాకీ స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు మండలం ఆర్.బి.కె చైర్మన్ ముల్లగూరవాండ్లపల్లెకు చెందిన మల్లి కార్జున, అతని అన్న చింతల రామచంద్రకు భూమి తగాదాలు, పాత కక్షలున్నాయి. ఈ క్రమంలో గత ఏడాది మల్లికార్జునపై ఓ సారి హత్యాయత్నం జరిగింది. అప్పటి నుంచి చింతల రామచంద్ర మదనపల్లెలో నివాసం ఉంటూ ఎలాగైనా మల్లికార్జునను చంపాలని కుట్రపన్నాడు. ఈ క్రమంలో గాలివీడుకు చెందిన కిరాయి హంతకుడు కళ్యాణ్ చక్రవర్తి ద్వారా మల్లికార్జునను హత్య చేయడం కోసం రూ.3,70,000 ఒప్పందం కుదుర్చుకున్నాడు. కళ్యాణ్ చక్రవర్తి అనుచరులు తిరుపతికి చెందిన మణికంఠ, సంపత్, నరేంద్ర ద్వారా చంపేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. రామచంద్ర బంధువు అయిన సదుం మండలం జోగివారిపల్లె పంచాయతీ పాతపేటకు చెందిన కుమార్ స్వామి, పీలేరు మండలం, ముల్లగూరవాండ్లపల్లెకు చెందిన చింతల ప్రసాద్ ద్వారా సమీప గ్రామం యానాది కాలనీకి చెందిన నాగరాజ ద్వారా ఒక నాటు తుపాకీ సిద్ధం చేసుకున్నారు. ఈ నెల 14 రాత్రి మల్లికార్జున ఇంటి నుంచి మూత్ర విసర్జనకు బయటకు వచ్చి తిరిగి ఇంటిలోకి వెళ్లే సమయంలో అప్పటికే చెట్ల మరుగున కాపు కాస్తున్న నాగరాజ, రామచంద్ర నాటు తుపాకీతో కాల్చడంతో అతనికి గాయాలయ్యాయి. దీంతో ఇద్దరు అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నిందితులు గత నెల 23న స్థానిక మదనపల్లె మార్గంలో ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఉండగా ఏడుగురు నిందితులను అరెస్టు చేశామన్నారు. నిందితుల నుంచి ఒక కత్తి, మోటారు సైకిల్, 6 సెల్ఫోన్లు, నాటు తుపాకీతో కాల్చుటకు ఉపయోగించిన గన్ పౌడర్, 6 సీసపు గుండ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఫరారీలో ఉన్న నాగరాజ, భీమయ్య అని నిందితులను గురువారం నాటు తుపాకీతో సహా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సిఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు నరసింహుడు, పి.వి.రమణ, ఎఎస్ఐ హేమసుందరం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఓటర్ల సవరణ జాబితా సిద్ధం

ప్రజాశక్తి - కడప

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా–2023ను ఎలాంటి పెండింగ్ లేకుండా సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. రాజధాని అమరావతి నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిపై ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఇఒ గత నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8 వరకు ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2023 జనవరి 5న తుది ఎన్నికల జాబితా ప్రచురణ కానుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 25 నాటికి జిల్లా ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఆ మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇఆర్ఒలు, ఎఇ ఆర్ఒలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జెసి, కమిషనర్ డిఆర్ఒ గంగాధ రగౌడ్, ఆర్‌డిఒ పాల్గొన్నారు.

సిట్టింగుల్లో సీట్ల గుబులు!

- 'గడపగడపకూ' ప్రాధాన్యతపైనే సమీక్ష
- పనితీరు ప్రామాణికతతోనే టికెట్ల కేటాయింపు
- కడప, అన్నమయ్య జిల్లాల్లో ఆ ముగ్గురిపైనే అందరి దృష్టి
- నేడు తాడేపల్లిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్ష

అధికార వైసిపి ప్రజాప్రతినిధులకు టికెట్ల కేటాయింపు గుబులు పట్టుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయపతాకను ఎగుర వేయడానికి గడపగడపకూ ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని వైసిపి నాయకత్వం చుక్కానిగా భావించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఏడాది కిందటి నుంచి కడప, అన్నమయ్య జిల్లాలోని 15 అసెంబ్లీ, రెండు ఎంపీ నియోజకవర్గాల్లో గడపగడపకూ కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేసింది. ఇందులో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల్లో ఆదరణ కలిగిన వారికే టికెట్లు కేటా యిస్తామనే పారామీటర్ పట్ల అధికార పార్టీ ఎమ్మెల్యే, ఎంపీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో 15 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఉమ్మడి కడప జిల్లాలోని 10 ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను వైసిపి క్లీన్‌స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇదేతరహాలో చిత్తూరు జిల్లా నుంచి వచ్చిన 15 మండలాలు, కడప జిల్లా నుంచి 15 మండలాలు కలిపి ఏర్పడిన అన్నమయ్య జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపితే ఏర్పడిన ఏడింట్లోనూ వైసిపి విజయకేతనం ఎగురవేసింది. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఎత్తుకు పైఎత్తులతో టికెట్ల రాజకీయం వేడెక్కిస్తోంది.

ఏడాదికి ముందే ఎన్నికల కోలాహలం

2024 సార్వత్రిక ఎన్నికలకు ఏడాదిన్నర ముందే రాష్ట్రంలో ఎన్నికల వాతా వరణం నెలకొంది. ఈనేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల్లో గడప గడపకూ కార్యక్రమం, బాదుడేబాదుడే, ఇదే మిఖర్మ, కౌలురైతుల పరిహారం వంటి కార్యక్రమాలతోపాటు ప్రాంతాల వారీగా



సభలు, సమావేశాలు,నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తుండడంతో రాజకీయ వేడి రాజుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైసిపి క్వీన్‌స్వీప్‌పై కన్నేసింది. ఇందులోభాగంగా మూడు నెలలకు ఒకసారి ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమీక్ష, పొలిటికల్ ప్రొఫెషనలిస్టులను నియమించుకుని ఎలాగైనా తమ అభ్యర్థుల గెలుపును దక్కించుకోవాలని ఆలోచనలతో అన్ని కోణాలను పరిశీలిస్తుండడం ఉత్కంఠను రేపుతోంది.

ఆ ముగ్గురూ అధిగమించేనా!

ప్రతి మూణ్నెల్లకోసారి ఎమ్మెల్యేలు, ఎంపీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షా నిర్వహిస్తున్నారు. గత సమీక్ష సందర్భంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూరు, మదనపల్లి ప్రజాప్రతినిధులు గడప, గడపకూ ప్రభుత్వం కార్యక్రమం అమలు విషయంలో వెనుకబడిన సంగతిని ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గడపగడపకూ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమ స్యలను తెలుసుకుని, వాళ్ల సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. దీనికి తోడు ప్రజల్లో ఆదరణను పెంచుకోవడానికి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తర్వాత టికెట్లు కేటాయింపు విషయ ంలో బాధ పడకూడదని హెచ్చరించడం అందరికీ తెలిసిందే.

వైసిపిలో పెరుగుతున్న ఆశావహులు

కడప అసెంబ్లీ వైసిపి టికెట్‌ను ఐదుగురు అభ్యర్థులు ఆశిస్తున్న నేపథ్యంలో ఉత్కంఠను రేపుతోంది. కమలాపురం అభ్యర్థి మారే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాల నేపథ్యం ఆసక్తికరంగా మారింది. జమ్మలమడుగు టికెట్ కేటాయింపు అంశం ఉత్కంఠ రాజ్యమేలు తోంది. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు అవమానించారనే ఉద్దేశంతో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి వైసిపిలో చేరిన సంగతి తెలిసిందే. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, మాజీమంత్రుల్లో టికెట్ ఎవరికి లభిస్తు ందోననే అంశం ఉత్కంఠను రేపుతోంది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గడప గడపకూ ప్రభుత్వ కార్యక్రమాన్ని అమలు పరచడంలో నేతలం దరిలో ముందున్న సంగతి తెలిసిందే. ఏదేమైనా అధికార వైసిపిలో టికెట్ల కేటాయింపు వ్యవహారం ఉత్కంఠను రేకెత్తిస్తుండడం ఆసక్తి కరంగా మారింది.



పెద్ద దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, సంగీత దర్శకులు ఎ.ఆర్. రెహమాన్

అందరూ క్షేమంగా ఉండాలి

పెద్ద దర్గా సందర్శనలో రజనీకాంత్, ఎ.ఆర్.రెహమాన్

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజలందరూ క్షేమంగా ఉండాలని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ పేర్కొన్నారు. గురువారం అమీన్‌పీర్ (పెద్దదర్గా)ను వారు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారితోపాటు రజనీకాంత్ పెద్ద కుమార్తె ఐశ్వర్య పెద్ద దర్గాకు విచ్చేశారు. సంప్రదాయ ప్రకారం దర్గా నిర్వాహకులు వారికి స్వాగతం పలికి తలకు దర్గా పీఠాధిపతి పాగా చుట్టారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. పూల చదార్‌ను సమర్పించారు. రజనీకాంత్ పుట్టిన రోజు సందర్భగా తిరుమలలో శ్రీవారిని దర్శించుకుని రోడ్డు మార్గాన కడప పెద్ద దర్గాకు విచ్చేశారు. అరగంటపాటు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంగీత దర్శకులు ప్రతి ఏడాది లాగే ఉరుసు సందర్భంగా దర్గాను సందర్శించారు. రజనీకాంత్, ఎ.ఆర్. రెహమాన్ కడపకు విచ్చేయడంతో వారిని చూడడానికి అభి మానులు ఎగబడ్డారు. వారితో సెల్ఫీ దిగడానికి పోటీ పడ్డారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకో వడంతో తొక్కిసలాట చోటు చేసుకోకుండా కడప పోలీసులు ముందుజాగ్రత్తలు చర్యలు తీసుకున్నారు.

అమరజీవి త్యాగం ఆదర్శనీయం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కలెక్టర్ వి. విజయ్ రామరాజు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో అమరజీవి పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానికి జెసి సాయి కాంత్ వర్మ తో పాటు ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వరుసగా 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలకు అశేష స్ఫూర్తిగా నిలిచిన ఆయన మన తెలుగువారని చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. 1930 సంవత్సరంలో సత్యాగ్రహంలో పాల్గొని ఆయన జైలు జీవితాన్ని కూడా అనుభవించారన్నారు. మానవులంతా ఒక్కటే కుల మత భేదం ఉండకూడదనే నినాదంతో ముందుకు వెళ్లే వారన్నారు. కార్యక్రమానికి ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు,అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ప్రణాళికతో కూడిన విద్య సత్ఫలితాలనిస్తుంది

ప్రజాశక్తి-కడప సిటీ



మాట్లాడుతున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

ప్రణాళికతో కూడిన విద్య సత్ఫలితాలనిస్తుందని జిల్లా సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 14 నుంచి 17 వరకు డిసిఇబి సెక్రటరీ శోభారాణి ఆధ్వర్యంలో కడప డివిజన్ ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సి పరీక్షా పత్రాల అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రం పై ప్రతి విద్యార్థికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అప్పుడే పరీక్ష విధానానికి అనుగుణంగా విద్యాభ్యాసం చేస్తాడని తెలిపారు. పరీక్షా ఫలితాల్లో వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానం నిలిపేందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్లు ప్రణాళికా ప్రకారం ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎంఇఒలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అనంతరం మ్యాథమెటిక్స్ రిసోర్స్ పర్సన్లు సురేష్, సూర్య నారాయణరెడ్డి పదో తరగతి ప్రశ్నాపత్రం ప్రిపరేషన్ పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.

చక్కటి శరీర సౌష్టవానికి డ్రిల్ ఒక ఔషధం

కడప : దేహ దారుఢ్యానికి, చక్కటి శరీర సౌష్టవానికి డ్రిల్ ఒక ఔషధంలా పనిచేస్తుందని ఎన్‌సిసి 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ విభోర్ గుప్తా అన్నారు. కడప నగరంలోని తెలుగుగంగ కాలనీలో నిర్వహించబడుతున్న 11వ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపులో భాగంగా గురువారం ఎన్‌సిసి క్యాడెట్లకు డ్రిల్, మ్యాప్ రీడింగ్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ డ్రిల్‌లో పరిపూర్ణత, మ్యాప్ రీడింగ్‌లో మెలకువలు నేర్చుకోవడం ద్వారా ఎన్‌సిసి పరీక్షలలో మంచి గ్రేడింగ్ సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ తాప, అధికారులు మహేష్, వెంకటరమణ, రాజశేఖర్, ఇమామ్ ఖాసీం, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం



ఫోన్‌ద్వారా సమస్యలు వింటున్న ఎస్ఇ

కడప : విద్యుత్ వినియోగదారుల నుంచి తమ దృష్టికి వచ్చిన వివిధ రకాల విద్యుత్ సమస్యలను తక్షణం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. ముని శంకరయ్య తెలిపారు. గురువారం 'డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇ కార్యక్రమం ద్వారా కడప, ఖాజీపేట, కమలాపురం, విఎన్ పల్లి, చింతకొమ్మదిన్నె తదితర ప్రాంతాల నుంచి విద్యుత్ వినియోగదారులు సమ స్యలను తమ దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. సమస్యలన్నిటిని తమ సిబ్బంది పరిశీలించిన అనం తరం పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి సుబ్రహ్మణ్యం జి. వి. సుబ్బారావు, జూనియర్ ఇంజనీర్ జి. లావణ్య పాల్గొన్నారు.

బృంద వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నం వడ్డిస్తున్న హరిప్రసాద్

కడప అర్బన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా టైలర్ మిరియాల ఈశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బృంద వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం హరిప్రసాద్‌ను పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కుల, మతాలకు అతీతంగా అందరి అభిమానాన్ని చురగొన్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా హరిప్రసాద్‌కు టికెట్ కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డయ్య యాదవ్, బాబు, రంగా, ఏసయ్య పాల్గొన్నారు.

అక్రమ బదిలీలు పారదర్శకత పాలనలో భాగమా? : యుటిఎఫ్



మాట్లాడుతున్న మాదన విజయకుమార్

కడప అర్బన్ : ఒక పక్క ఉపాధ్యాయ బదిలీలకు షెడ్యూల్ విడుదల చేసి మరో పక్క ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అక్రమ బదిలీలు నిర్వహించడం పారదర్శకత పాలనలో భాగమా అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాలన పారదర్శకతకు మారుపేరని పదేపదే ప్రకటించుకునే రాష్ట్ర ప్రభుత్వం, కొందరు ఉపాధ్యాయుల పైరవీలకు తలొగ్గి కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుసూ దొడ్డి దారిన అక్రమ బదిలీలు నిర్వహించడం దుర్మార్గమన్నారు. అక్టోబర్‌లో చేపట్టాల్సిన ఉపాధ్యాయ బదిలీలు డిసెంబర్ వరకు నిర్వహించకుండా కాలయాపన చేయడం దారుణమని తెలిపారు. బుధవారం విజయవాడలో జరిగిన జిల్లా విద్యాశాఖాధికారుల సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖాధికారులు అక్రమ బదిలీలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను రహస్య సీల్డ్ కవర్లో డిఇఒలకు అందజేయడం శోచనీయమన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బదిలీల్లో కేటగిరి 1, 2 లలోని కొన్ని స్థానాలను బ్లాక్ చేస్తామని ఇప్పటికే అధికారులు ప్రకటించారని, మిగిలిన ఖాళీలను సిఫార్సు బదిలీల ద్వారా భర్తీ చేస్తే మారు మూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లోనే ఉండి పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే సిఫార్సు బదిలీలను రద్దు చేసి తమ పారదర్శకతను, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. సమావేశంలో యుటిఎఫ్ నాయకులు పి.కిరణ్ కుమార్, సి.వి.రమణ, శివశంకర్ పాల్గొన్నారు.

నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహించొద్దు

చెన్నూరు : కనపర్తి జగనన్నలే అవుట్ లలో చేపట్టబోయే ఇంటి నిర్మాణాల విషయంలో అధికారులంతా సమన్వయంతో పనిచేసి పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ అన్నారు, గురువారం సాయంత్రం స్థానిక మండల ప్రజా పరిషత్ సభా భవనంలో హౌసింగ్‌పై ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పంచాయతీల్లో ఎంతెంత మంది గృహ నిర్మాణ లబ్ధిదారులు ఉన్నారు, వారిలో ఎంతమంది సక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపట్టలేదో(నిలిచిపోయిన వాటిని) వారిని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గుర్తించి వారికి పూర్తి అవగాహన కల్పించే విధంగా ఇంజనీర్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాల నుండి బ్యాంకుల ద్వారా మరో రూ. 35 వేల కలిపి మొత్తం రూ. 2.15 లక్షతో ఇంటి నిర్మాణం చేపడు తారన్నారు. అనంతరం తహశీల్దార్ పటాన్ అలీ ఖాన్, ఎంపీడీవో జాన్ వెస్లీ, హౌసింగ్ ఎఇ మాట్లాడారు.

కొనసాగుతున్న కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కడప సిటీ



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఆర్‌డి కోటేశ్వరి

ఎంఎల్‌హెచ్‌పి (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్) ఉద్యోగుల సాధారణ బదిలీలు కౌన్సెలింగ్ గురువారం కొనసాగింది. సుమారు 727 మంది ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు, తిరు పతి జిల్లాలకు చెందిన వారు హాజరయ్యారని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరి చెప్పారు. 225 ఖాళీలు మాత్రం చూపించామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరిం టెండెంట్ పత్తికొండ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్లు ఎస్.కె. రాఘవేంద్ర, బత్తినయ్య, వై. ఆథావుళ్ల, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలన

కడప అర్బన్ : నగరంలో ఈ నెల 17న నిర్వహించబోయే బిసి భవన్ శంకుస్థాపన, బహిరంగ సభకు చేస్తున్న ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పరిశీలించారు. ఆయనతోపాటు ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య, కొప్పల శివ యాదవ్, దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, శ్రీధర్, బడిగింజల రెడ్డయ్య పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

పట్టణంలోని సీనప్ప బావి వీధి వద్ద నూతన డ్రెయినేజీ కాలువల నిర్మాణ వల్ల మెయిన్ పైప్ లైన్ పగిలిపోయింది. ప్రజలకు నీటి సరఫరా నిలిచి పోయిన విషయం తెలుసుకున్న మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశారు. నీటి సమస్య లేకుండా పరిష్కరించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న మెయిన్ పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు మరమ్మతులు చేపట్టామన్నారు.

విద్యారంగానికి పెద్దపీట

ప్రజాశక్తి కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో నాడు నేడు కింద ఆధునీకరణ పనులు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబు అన్నారు. గురువారం నాడు నేడు పనులకు శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. మనబడి నాడు నేడు కార్యక్రమం కింద పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను, సదుపాయాలను కల్పించాలనే ఆలోచనతో విడతల వారీగా పను లను చేపడుతురని తెలిపారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ కడప నగరంలోని ఎంతో ప్రాచీనమైన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రూ. 1 కోటి 59 లక్షల, 30 వేల రూపాయల అంచనాతో ఆధునికీకరణ పనులు చేపట్టారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సి. సూర్యారావు, డిఇఒఒ శ్రీనివా సులురెడ్డి, ఎస్ఎస్ఎ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖరన్, డిఇ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యానాదయ్య, కార్పొరేటర్లు షేక్ మొహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్, లెక్చరర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నైతిక విలువలు అవసరం

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థి దశ నుండే విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకు లైబ్రరీ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పుష్పలత అన్నారు. గురువారం నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో సేవ్ ద చిల్డ్రన్స్ సంస్థ సహకారంతో విద్యార్థులకు ఎంతో విలువైన 80 లైబ్రరీ పుస్తకాలను సంస్థ ప్రతినిధి శిరీష పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చాంద్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దగలమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ సభ్యులు ఇంతియాజ్, ఉపాధ్యాయులు మహమ్మద్ ఆయుబ్, ఖాజా మైనుద్దీన్, ఎఫ్ఎం కరీముల్లా ఖాదర్, ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, షాబుద్దీన్, జుబేర్ పాల్గొన్నారు.

అణచివేతకు బిజెపి కుట్ర

కడప అర్బన్ : భారతీయ జనతా పార్టీ మరో మారు దేశంలోని ముస్లిం మైనార్టీలు, ఎస్సీలు, బీసీలు, ఓబీసీల అణచివేతకు కుట్రకు యత్నిస్తోందని కాంగ్రెస్ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం లోని మైనార్టీ శాఖ, సామాజిక న్యాయం మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ముస్లింలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఓబీసీలకు విద్యార్థులకు ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్లు, పోస్ట్మటిక్స్ స్కాలర్‌షిప్‌లు ఫెలోషిప్ ద్వారా నిధులు మంజూరు చేస్తూ వస్తున్న నిధులను ఆపివేశారన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్. చిన్న కులయప్ప, నగర చైర్మన్ గోపాల్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ జి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ

ఒంటిమిట్ట : ఆటోడ్రైవర్లు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిఐ పురుషోత్తమరాజు పేర్కొన్నారు. గురువారం ఆటో డ్రైవర్లతో రామాలయం సర్కిల్ వద్ద సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవరూ డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. ఆటోప్రమాదాలు అధికమవుతున్నాయని ప్రతి డ్రైవరకూ నెమ్మదిగా ఆటో నడిపి ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని చెప్పారు. అనంతరం డ్రైవర్లతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్ రావు, కానిస్టేబుళ్లు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ పురుషోత్తమరాజు



మహా సభలో మాట్లాడుతున్న శ్రీనివాసులురెడ్డి

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

విద్యుత్ కాం ట్రాక్ట్ కార్మికు లందరికీ రెగ్యులర్ చేస్తామని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట నిలబెట్టుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా 2వ మహా సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో ఉన్న 25,000 మంది విద్యుత్ కార్మికులను సంస్థలో విలీనం చేసుకుని ,రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. 6,000 మంది పీస్ రేట్ కార్మి కులకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 2021 విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని తెలిపారు. రాష్ట్ర విద్యుత్‌సంస్థను రాష్ట్ర ప్రభుత్వ అదీనంలోనే కొనసాగించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని చెప్పారు. ఈనెల 28న రాష్ట్ర మహాసభలు గుంటూరులో ఉంటాయని పేర్కొన్నారు. జయప్రదం చేయడానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలోయునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసులు, ఎపిడిసిల్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, డిస్కమ్ ప్రధాన కార్యదర్శి బి. సుమన్, డిస్కం సహాయ కార్యదర్శి కె. సురేష్ బాబు, మైదుకూరు డివిజన్ అధ్యక్షుడు బి. సుజన్, కార్యదర్శి కొండయ్య, హరి, బద్వేల్ సబ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రఫీ, శేషయ్య, జిల్లా ఉపాధ్యక్షులు హరి,కొండారెడ్డి, కమిటీ సభ్యులు హుస్సేన్, కుమార్, ట్రాన్స్‌కో నాయకులు మధుసూదన నాయుడు, సాయి సుబ్బరాయుడు, గంగాధర్, రవిచంద్రారెడ్డి, నబి, క్రిష్ణారెడ్డి విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

డాక్టర్ 'ముడమాల' కు సన్మానం

బద్వేలు : డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం బద్వేలు విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉత్తమ సేవలు అవార్డు రావడం అభినందనీయమని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ,పట్టణ అధ్యక్షులు రఫీ ,బాలరాజు ,దస్తగిరిలో అన్నారు. కరోనా కష్టకాలంలో ఆయన ఉత్తమ సేవలు అందించడంతో పాటు ఒక్క రూపాయికే వైద్య సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులకు నిర్వాణ హాస్పిటల్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వయోవృద్ధులకు అన్యాయం

కడప అర్బన్ : రైళ్లల్లో ప్రయాణించే వయోవృద్ధులకు రాయితీలు పునరుద్ధరించే పరిస్థితి లేదని రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ప్రకటించడం కేంద్రం వయోవృద్ధులను అన్యాయం చేయడమేనని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ పేర్కొన్నారు. గురువారం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానురానూ రైల్వేశాఖ సేవా రంగం నుంచి వ్యాపార రంగంగా మారుతుందని ఆరోపించారు. దేశం అభివృద్ధి రంగంలో ప్రయాణిస్తుందని చెప్పే ప్రధాని నరేంద్ర మోడీ ఈ అన్యాయంపై ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. . వయోవృద్ధులకు ఉన్న రాయితీలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

పిహెచ్‌సిలో డిప్యూటీ డైరెక్టర్ తనిఖీ

చింతకొమ్మదిన్నె : ఎన్‌విబిడిసిపి డిప్యూటీ డైరెక్టర్ రామనాథం స్థానిక పిహెచ్‌సిలో గురువారం తనిఖీ చేపట్టారు. ఓపి పేషంట్ల లిస్టును పరిశీలించారు. ఎంతమంది వస్తున్నారు, అందరికీ సకాలంలో వైద్యం అందిస్తున్నారా అని ఆరా తీశారు. రికార్డు, ల్యాబ్ గదులను సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో పిహెచ్‌సి పరిధిలోని ప్రజల ఆరోగ్యలపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వారికి వ్యాధుల పట్ల అవగాహన కల్పించానలి డాక్టర్ రాఘవేంద్రరెడ్డికి సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పశువుల ఆరోగ్యంపై అప్రమత్తత ముఖ్యం

ప్రజాశక్తి - చాపాడు

ప్రస్తుత సీజ న్‌లో పశువుల ఆరోగ్యంపై అప్రమత్తత ఎంతో ముఖ్యమని వెదురూరు పశువైద్యాధికారి విజయ్ కుమార్ సూచించారు. పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎన్ అనంతపురంలో గురువారం పశువులకు ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. విజయకుమార్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పశువుల్లో ముద్ద చర్మ వ్యాధి, లంపీ స్కిన్ వ్యాపించే అవకాశం ఉందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాధిని గుర్తించిన వెంటనే చికిత్స మొదలు పెడితే తొందరగా నయం అవుతుందన్నారు. వైద్యుల సూచన మేరకు యాంటీ బయోటిక్స్ వాడాలన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఇమ్యూనో బూస్టర్లను వాడాల్సి ఉంటుందన్నారు. లేగదూడలకు శీత గాలులు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎద లక్షణాలు గమనిస్తూ లక్షణాలు కనబడగానే రైతులు ఎద సూదులు వేయించాలని సూచించారు. రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.ప్రకాష్ మాట్లాడుతూ రైతులు వాతావరణ, వర్షం సమాచారం, వ్యవసాయ పశు పోషణ సమాచారం కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800ను సంప్రదించి సలహాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో జెవిఒ చలపతి, సిబ్బంది లక్ష్మినారాయణ, శ్రీకాంత్, రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్, అనంతపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వాస్తవాలు తెలుసుకోకుండా టిడిపి ఎమ్మెల్సీ బిటెక్ రవి, ఆ పార్టీ నాయకులు వైసిపి ప్రభుత్వం పై, గూడూరు గురుప్రసాద్, బాబయ్యపై చేస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్త వమని పురపాలక చైర్మన్ వరప్రసాద్, మార్కెట్



మాట్లాడుతున్న చైర్మన్ ప్రసాద్, గురుప్రసాద్

యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ పేర్కొ న్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 420 పనులు చేస్తూ, 420 మాటలు చెప్పే అతన్ని అడ్డుపెట్టుకొని మీరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. మీరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని మేము సాక్ష్యాధారాలతో సహా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇందుకు మీరు సిద్ధమేనా అని ప్రశ్నించారు. మట్కా, జూదం విషయానికి వస్తే టిడిపి ప్రభుత్వం హయాంలోనే పులివెందులలో రోజురోజుకూ పెరిగిపోయాయని విమర్శించారు. ఎవరినైనా విమర్శించేటప్పుడు సరైన ఆధారాలతో చేస్తే బాగుంటుందని వారు హితవు పలికారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రిపల్లి సర్వోత్తమరెడి, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, సతుపాటి శ్రీనివాసులు, కో-ఆప్షన్ చంద్రమౌళి, కోళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

శారీరక దృఢత్వమే మానసిక ఆనందం

ప్రజాశక్తి - కొండాపురం

శారీరక దృఢత్వం కలిగి ఉన్నప్పుడు మానసిక దృఢత్వాన్ని పొందగలరని అంతర్జాతీయ జిమ్నాస్టిక్ క్రీడాకారిని బి.అరుణ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలంలోని టి.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 2021-22 విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు రూ.10,000, రూ.5000, రూ.5000 వంతున మాజీ సర్పంచు బొమ్మిరెడ్డి మహానంద రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.అరుణారెడ్డి మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. అనంతరం మాజీ సర్పంచు బి.మహానందరెడ్డి ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించేది లేదని డిఎస్‌పి శ్రీనివాసులు హెచ్చరించారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తామందరం నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు. అసాంఘిక కార్యక్రమాలను నివారించుటకు ప్రత్యేకంగా డే డ్యూటీలను కూడా అమలుచేస్తున్నామన్నారు. ప్రభుత్వం, ఎస్‌పి కెకె అన్బురాజన్ ఉత్తర్వులు మేరకు అసహ్యమైన కార్యక్రమాలను ప్రోత్సహించే వారిపై, సంబంధం ఉన్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడంతోపాటు, జిల్లా బహిష్కరణ కూడా ఉంటుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, హెడ్ కానిస్టేబుల్ రామ్‌గోవిందు, కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తులకు రూ.10వేలు వితరణ

వేంపల్లె : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని క్రీడాకారుల దుస్తుల కోసం వార్డు మెంబర్ నరసింహా గౌడ్ రూ.10 వేలు వితరణ చేశారు. గురువారం కళాశాల ఆవరణలో నరసింహ గౌడ్ ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజినేయులుకు నగదు అందజేశారు. ఈ డాక్టర్ యోగాంజినేయులు మాట్లాడుతూ క్రీడాకారులను ఆదుకొనేందుకు నరసింహ గౌడ్ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈనెల 21న సిఎం జగన్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా విద్యార్థులకు ఇవ్వడం హర్షణీయమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, పతి విద్యార్థి చదవడంతోపాటు క్రీడల్లో రాణించాలని దాత నరసింహ గౌడ్ కోరారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, పాములూరు వైసిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, అలిరెడ్డిపల్లి ఎంపిటిసి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండలంలోని మల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలకు కారణమైన ప్రధానోపాధ్యాయులు కృష్ణనాయక్, ఉపాధ్యాయుడు బ్రహ్మానందరెడ్డిని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్లెపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని, దీనిపై ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అనేక మార్లు స్కూల్ వద్ద ఆందోళనలు చేసిందన్నారు. జిల్లా అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుడ్ని సస్పెండ్ చేయకపోతే రాజీనామా చేయడానికి సిద్ధమవుతానని ఎంపిపి వీర నారాయణ రెడ్డి తెలపడాన్ని అధికారులు తీవ్రంగా తీసుకోవాలని వారన్నారు. ఇప్పటికైనా వారిపై చర్యలు తీసుకొనకపోతే శుక్రవారం విద్యార్థులు, తల్లి దండ్రులతో కలసి ఆందోళనలో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు కలివేల రాజశేఖర్, ఎర్రంపల్లి అజయ్, సహాయ కార్యదర్శి సందీప్, కమిటీ సభ్యులు రాహుల్ పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు : బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అథ్లెటిక్స్ పోటీలు, జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ కార్యదర్శి అహ్మర్‌బాషా తెలిపారు. ఆ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉదయం పోటీలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లావారు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారు జనవరి12న బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగనున్న నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికవుతారని తెలిపారు. జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ (దూరపు పరుగుపందెం పోటీలు) ఈనెల 24న ప్రకాశం జిల్లా చిన్నగంజాంలో జరుగుతాయని తెలిపారు.

ప్రకాష్‌నగర్‌లో విద్యుత్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు ప్రకాష్‌నగర్‌లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల ఏర్పాటు పనులను గురువారం ప్రారంభించారు. స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో వార్డు ఇన్‌ఛార్జి ప్రశాంత్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు అధికారులు స్పందిస్తూ మెయిన్ రోడ్డు వెంబడి అవసరమైన పనులు మొదలెట్టారు. పనులను ప్రశాంత్ దగ్గరుండి పర్యవేక్షించారు. స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వరి సాగుముమ్మరం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో కుందూ, పెన్నా నది పరివాహక గ్రామాలతోపాటు బోరుబావుల కింద రెండవ కారు వరి పంట సాగుకు రైతులు ముమ్మరం చేస్తున్నారు. ఖరీఫ్‌లో మండల పరిధిలో 16 వేల ఎకరాల్లో వరి పంట సాగైంది. ముందస్తుగా సాగు చేసిన వరి పంట 5 వేల ఎకరాల వరకు ఇప్పటికే నూర్పిడి చేశారు. కొంత మంది రైతులు పంట పూర్తయాని ప్రస్తుతం తుపాను వల్ల నూర్పిడిని వాయిదా వేశారు. పదివేల ఎకరాల వరకు వరి పంట నూర్పిడి చేయాల్సి ఉంది. 5 వందల ఎకరాల్లో పంట వర్షానికి దెబ్బతిని నామమాత్రంగా దిగుబడి వస్తోంది. ఈ ఏడాది వరి దిగుబడి ఆశాజనకంగా ఉన్నా, తుపానుతో దెబ్బ తింటుందని రైతులు పేర్కొంటున్నారు. వరుస వర్షాలతో ఇతర ఆరుతడి పంటల సాగు కష్టంగా మారడంతో రెండవ పంటగా వరినే సాగు చేయాలనే ఆలోచన రైతుల్లో ఉంది. ఇప్పటికే వరి నారు సాగు చేసి దుక్కిళ్ళు చేపడుతున్నారు. పెన్నా పరివాహక గ్రామాల్లో వరి నాట్లు వేస్తున్నారు. కెసి కెనాల్ కాలువ కింద వరి పంట నూర్పిడి పనులు జరుగుతున్నాయి. మార్చి వరకు నీరు వస్తే మళ్లీ వరి పంట సాగు చేసేందుకు అవకాశం ఉంటుంది. బోరు బావులు ఉన్న రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ముందస్తుగా వరి పంట సాగు చేసిన



సోమాపురం వద్ద సాగు చేసిన వరి నారు

రైతులు ప్రస్తుతం మళ్లీ వరి సాగు చేస్తున్నారు. మండల పరిధిలో నాగులపల్లె, చాపాడు, సీతారామపురం, అనంతపురం, రాజువారిపేట, అయ్యవారిపల్లె తదితర గ్రామాల పరిధిలో వరి పంట సాగుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతేడాది వేసవిలో 5 వేల ఎకరాల వరి సాగు చేపట్టారు. ఈ ఏడాది మరింత సాగు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇంటర్నేషనల్ ఏషియన్ క్రికెట్ పోటీలకు 'సాహిత్య' విద్యార్థి ఎంపిక

- ఆర్థికంగా చేయూతనిస్తే రాష్ట్రానికి మంచి పేరు తెస్తా : మహేష్ యాదవ్

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక సాహిత్య డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి గోర్ల మహేష్ యాదవ్ ఈనెల 26 నుంచి 31 వరకు నేపాల్‌లో జరిగే ఇంటర్నేషనల్ ఏషియన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.సంజీవరెడ్డి తెలిపారు. ఆ మేరకు గురువారం స్థానిక కళాశాలలో కడప జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రెసిడెంట్ గంగసాని సాంబశివారెడ్డి, జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య మహేష్‌ను అభినందించారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జమ్ములో నిర్వహించిన జాతీయ స్థాయిలో మహేష్ పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ నుంచి ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనే అవ కాశాన్ని పొందాడన్నారు. 2021 మహారాష్ట్ర నాగ పూర్‌లో జరిగిన పోటీల్లో కూడా మహేష్



మహేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న సాంబశివారెడ్డి, వెంకటసుబ్బయ్య

మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అనంతపురం, ఏలూరు, విజయవాడ, రాజమండ్రి, తిరుపతిలో జరిగిన పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచారని వివరించారు. తమ కళాశాల విద్యార్థి ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటర్నేషనల్ పోటీల్లో ప్రతిభ కనబరిచేందుకు తమ వంతు సహాయం అందజేస్తామన్నారు.

కడప జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రెసిడెంట్ సెక్రటరీలు మాట్లాడుతూ మహేష్ యాదవ్ క్రికెట్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరుస్తున్నాడని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సాహం అందిస్తే మరింతగా రాణించగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం నేపాల్‌లో జరిగే ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొ నేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేవన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని దాతలు ముందుకొస్తే ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్థిక సాయం చేయదలచిన వారు 63005 53295కు ఫోన్ పే చేయగలరని కోరారు.

వయోపరిమితి పెంచాలని డివైఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు, అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జి డేవిడ్‌రాజ్ కోరారు. పట్టణంలోని గాంధీ రోడ్‌లో గురువారం గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు పరీక్ష గడువు పెంచాలన్నారు. నాలుగేళ్లుగా నోటిఫికేషన్లు లేకపోవడంతో పిజిలు, పిహెచ్‌డి, డిగ్రీ పూర్తి చేసి ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేర్ అయినవారు అనర్హులుగా మారారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థుల వయో పరిమితిని ఐదేళ్ల పెంచాలన్నారు. భారీగా సిలబస్ ఉన్నందు వల్ల కనీసం మూడు నెలల గడువును ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జగన్ ఇచ్చిన మాట ప్రకారం గత మూడేళ్లకుగాను 20,100 పోస్టులకు ఆ ఉద్యోగాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు



గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, సురేష్, ఓబులేసు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

ప్రజాశక్తి - కడప అర్బన్

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసి ప్రజల మదిలో చిరస్థాయిగా ఉండిపోయారని ఎస్‌పి కె.కె.ఎన్.అన్బురాజన్ పేర్కొన్నారు. నగ



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి

రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిపిఒ ఎఒ జ్యోతి, ఆర్ఐ వీరేష్, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రావు, ఆర్ఎస్ఐలు, పోలీస్, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

- నగరంలోని గోకుల్ సర్కిల్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి టిడిపి నగర అధ్యక్షులు సానపురెడ్డి శివకొండారెడ్డి పూలమాల వేసిన నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు వినోద్‌కుమార్, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, ప్రేమ్ కుమార్, రాయల్, కరీముల్లా పాల్గొన్నారు. **వేంపల్లె :** తెలుగు భాష మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతిని గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, శివ, సత్తార్, బద్రీ, రాఘవయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **వల్లూరు:** వల్లూరు ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుంధతి, సాయిప్రసాద్, సురేష్, జలజాక్షి, సివి సురేంద్ర, రెడ్డెమ్మ, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** అమరజీవి పొట్టి శ్రీరాములు నేటి యువ తరానికి ఆదర్శప్రాయుడని గ్రంథాలయ అధికారి జె.శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆంధ్ర అవతరణ సృష్టికర్త ప్రాణత్యాగి అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిడిఎస్ బైరవుడు, జాతీయ వాదకవి ఓబులేష్, సచివాలయ ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు. **మైదుకూరు :** స్థానిక అమ్మవారిశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు నివాళులర్పించారు. మార్కెట్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో యలవలి హరికిషన్. డివి సునీల్, ఎలిశెట్టి గురుప్రసాద్, దరిశా శ్రీనివాసులు, డివి సురేంద్ర, పబ్బతి గోపాల్, గుమ్మిడేల మధు, పల్లె వెంకటేశ్వర్లు, శంకురి రమణయ్య, జొన్నలగడ్డ శ్రీరాములు, పబ్బతి వేణు, మలిపెద్దు హరినాథ్, పెరురు రాము, నాగేళ్ల శేషు, అయ్యపుశెట్టి సురేంద్ర, కోటా సంజీవ్, చిలంకూరి మారుతి, కరములపూటి భార్గవ, ఇమ్మిడిశెట్టి సతీష్, కోటా సంజీవరాయుడు, కోప్పరపు సుబ్బరాజు, సగళా సునీల్, చంద్ర పాలూరి, చంద్ర మిట్టా, బాబు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గురువారం టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జంబాపురం రమణారెడ్డి, సునీల్‌కుమార్, నవనీశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, రాధా మనోహర్, సుమన్‌కుమార్, సురేష్‌కుమార్, సుధాకర్, ఓబుల్‌రెడ్డి, జింకల బాషా, జయచంద్ర, నెల్సన్‌కుమార్, ఖదీర్, సయ్యద్, రఫీ, దాదాపీర్, సుబ్బరాజా, ఫరాజ్, శ్రీను, లక్ష్మయ్య, జిలాన్, సురేష్, రామ చంద్రారెడ్డి, శ్రీనివాసులు, ఫిలిప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టుకార్డు ఉద్యమంతోనైనా సిఎం స్పందించాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపి కాంట్రాక్ట్ కార్మికులు తమ నిరసనలో భాగంగా గురువారం ముఖ్యమంత్రికి పోస్టు కార్డులను పంపారు. తమను క్రమబద్ధీకరించాలని 25రోజులుగా జెఎసి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పోస్ట్ కార్డులను పంపి తమ నిరసన తెలిపారు. జిఒ నెంబర్ 163 ప్రకారం ఇక్కడ పనిచేస్తున్న 1649 మంది కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఒకొక్కరూ ఒక్కో పోస్ట్‌కార్డు వెలగపూడిలోని సిఎం కార్యాలయానికి పంపారు. అనంతరం వారు పంప్‌హౌస్ గేటు ముందు కూర్చొని ప్ల కార్డులతో నినాదాలు చేశారు. ఎన్నికల ముందు జగన్ పాదయాత్రలో ప్రభుత్వం రాగానే తమను క్రమ బద్ధీకరిస్తుందని మాట ఇచ్చి ఇంతవరకు పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం, యాజమాన్య వైఖరి మారకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని



పోస్ట్ కార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

హెచ్చరించారు. అక్కడే వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నిరసనలకు ఆర్‌టిపిపి ఉద్యోగ సంఘాలు మద్దతుగా నిలిచాయి. జెఎసి నాయకులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వేరుకుళ్లుతో పంటకు నష్టం

ప్రజాశక్తి - లింగాల

మాండూస్ తుపాను వల్ల వేరుశనగ పంటలో తేమశాతం ఎక్కువై వేరుకుళ్లు ఆశించి పంటకు నష్టం జరిగే అవకాశం ఉందని కెవికె శాస్త్రవేత్తలు శశికళ, ప్రత్యూష పేర్కొన్నారు. తుపాను కారణంగా



పంటను పరిశీలిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

దెబ్బతిన్న పంటలను గురువారం పరిశీలింఆచరు. మండలంలోని రామనూతలపల్లి, గునకనపల్లి, చిన్న కుడాల తదితర గ్రామాల్లో రైతులు ఎక్కువగా వేరుశనగ పంట సాగు చేశారు. తెగులు నివారణకు వారు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్, ఆర్‌బికె ఇన్‌ఛార్జి చంద్రకళ, రైతులు పాల్గొన్నారు

మైదుకూరు : మడల పరిధిలోని అన్నలూరు గ్రామంలో గురువారం మినుము, మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మినుములో సస్యరక్షణలో భాగంగా కాండం కుళ్ళు తెగులు నివారణకు, జొన్నలో కత్తెర పురుగులు నివారించడానికి వారు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఒ పి.ప్రసన్న, సోయల్ సైంటిస్ట్ కెవికె హర్షిత, విఎఎలు, విహెచ్ఎలు సిద్దమ్మ. మధుసూదన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

లింగ వివక్షతపై ర్యాలీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయితీ పరిధిలోని 9వ వార్డులో కౌన్సిలర్ వెంకటలక్షుమ్మ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలు గురువారం లింగ వివక్షతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగవివక్షతను తల్లిదండ్రులు విడనాడాలన్నారు. సమాజంలో అందరూ మహిళలకు గౌరవం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మెప్మా సిఒ విమల, ఆర్‌పిలు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పెండింగ్ పరిహారం అందేలా చూడాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

గండికోట జలాశయం ప్రాజెక్టు కింద ముంపునకు గురైన కొర్రపాడు గ్రామ భాది తులకు పెండింగులో ఉన్న పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కోరారు. మండలంలోని



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొర్రపాడు గ్రామ పునరావాస కేంద్రంలో గురువారం ఉప మండలాధ్యక్షులు పుష్పలతతో కలిసి ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు తిరిగి గ్రామ, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముంపు భాదితులకు పెండింగులో ఉన్న రూ.3.25 లక్షల పరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. పశువులను మేపుకునేందుకు కొండకు వెళ్లేందుకు దారి లేక ఇబ్బందిగా ఉందని దారి ఏర్పాటు చేయాలని విన్నవించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం మంజూరయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొండకు దారి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమణారెడ్డి, హౌసింగ్ ఎఇ రవికుమార్, మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, సర్పంచులు భారతి, భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటేష్, ప్రభాస్, ఓబయ్య, గోవర్ధన్‌రెడ్డి, రామచంద్ర, ఆదినారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరారెడ్డి, మునిరెడ్డి, మండల అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్‌బికెను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మైలవరం

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి రైతులకు సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందేలా ముఖ్యమంత్రి జగన్ రూపకల్పన చేశారని పేర్కొన్నారు. మండల కేంద్రంలో రూ.21 లక్షల వ్యయంతో ఆర్‌బికెను నిర్మించామన్నారు. కార్యక్రమంలో చరిత బిల్డర్స్ అధినేత చెన్నకేశవరెడ్డి, జడ్‌పిటిసి మహాలక్ష్మి, ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, అధికారులుపాల్గొన్నారు

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల శివ నారాయణ కోరారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న చేనేత కార్మిక నేత

భాగంగా గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టి విధించడం ద్వారా వస్త్ర రంగానికి భారంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా రూ.6 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి షరతుల్లేకుండా ముద్రా రుణాలు ఇవ్వాలన్నారు. వృద్ధులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, సుబహన్, కొండయ్య, భీమ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - చెన్నూరు

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంఇఒ షర్మిల రాణి కోరారు. చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి సైన్స్ ప్రదర్శనలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణగా మెలగాలన్నారు. ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఐదు అంశాలపై ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన ఆమె పరిశీలించారు. ప్రదర్శనలో మండలంలోని ఐదు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. మండలస్థాయిలో విజేతగా నిలిచిన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపనున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, సత్యనారాయణ, గురువయ్య, రవిచంద్ర, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంపల్లె : విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్సుఫేర్ ఎంతో ఉపయోగ పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఓబుల్‌రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి సైన్స్‌ఫేర్‌ను ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులు ఉత్సాహభరితంగా ప్రాజెక్టులు చేసి పాల్గొన్నారు. వీటిని డాక్టర్ ఓబుల్‌రెడ్డి, నాగేంద్ర, విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రసాద్‌రావు న్యాయ నిర్ణేతలుగా పరిశీలించారు. ప్రాజెక్టులను 5 అంశాలుగా విభజించి ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. వీరు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని పాఠశాల హెచ్ఎం విజయకుమారి ఆకాంక్షించారు. జిల్లాస్థాయికి రామిరెడ్డిపల్లె, ఉర్దూ, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, శ్రీను, ఓబులేసు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను విజ్ఞాన ప్రదర్శనల ద్వారా వెలికి తీయవచ్చునని జిల్లా సైన్స్ అధికారి బి.మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. మండలస్థాయి సైన్‌ఫేర్ కార్యక్రమాన్ని ఎంఇఒ వీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బి.మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా జూనియర్ కాలేజి లెక్చరర్లు కరుణాకర్, చిన్నయ్య వ్యవహరించారు. 35 నమూనాలను విద్యార్థులు ప్రదర్శనకు తీసుకురాగా అందులో ఐదు ప్రథమ, ఐదు ద్వితీయ, ఐదు తృతీయ నమూనాలను ఎంపిక చేశారు. ప్రథమ స్థానం సాధించిన 5 నమూనాలను జిల్లాస్థాయికి పంపనున్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లను ఎంఇఒ, జిల్లా సైన్స్ అధికారి ప్రదానం చేశారు.

పోలీస్ బందోబస్తు మధ్య సచివాలయ దారికి చర్యలు

ఖాజీపేట : మండల పరిధిలోని రావులపల్లె గ్రామ సచివాలయ కార్యాల యానికి వెళ్ళే దారి సమస్య కొన్నేళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదు. గ్రామానికి చెందిన మద్దిక జయరామిరెడ్డి అనే వ్యక్తి స్థలం తనదంటూ అభ్యంతరం వ్యక్తపరుస్తూ న్యాయం చేయాలని అధికారులను ఎన్నోసార్లు వేడుకొన్నారు. ఇంటి స్థలానికి సంబంధించి దస్త్రాలను ఉన్నతాధికారులకు సమర్పించారు. ఈ విషయమై జయరామిరెడ్డి న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కాగా గురువారం పోలీసు బందోబస్తు మధ్య రావులపల్లి గ్రామంలో సచివాలయ కార్యాలయానికి దారి ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. జయరామిరెడ్డికి సంబం ధించి దస్త్రాలు సరైనవి కావని, ప్రజా అవసరాల కోసం సచివాలయానికి దారి ఏర్పాటు తప్పనిసరి కావడంతో చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : ఎంపిపి

బ్రహ్మంగారిమఠం : విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టినట్లు ఎంపిపి వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్‌సి, ఎస్‌సి, బిసి బాలుర వసతి గృహాల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎంపిపి మాట్లాడారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ మునెయ్య, ఎస్‌సి హాస్టల్ వార్డెన్ బాలుడు ఎంపిపిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పలణిరాజు, విష్ణు వర్ధన్‌రెడ్డి, సందీప్, బాలికల హాస్టల్ వార్డెన్‌లు విజయమ్మ, వెంకటేశ్వరమ్మ, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వేంపల్లె : స్థానిక మార్కెట్ వీధిలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎఎస్‌డబ్ల్యూఒ రామాంజనేయులు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు హరిప్రసాద్ పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. హాస్టల్ వార్డెన్ సుజాత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.